క్లుప్తంగా

మట్టపల్లి ఆలయ హుండీ ఆదాయం రూ.12,71810



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ లెక్కిస్తున్న శ్రీసాయి సేవా సంఘం సభ్యులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీన ర్సింహస్వామి ఆలయ హుండీని దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. ఈ ఏడాది మే నెల 27వ తేదీ నుంచి ఈ నెల 20వ తేదీ వరకు ప్రధాన హుండీ ఆదాయం రూ. 12,35,910, అన్నదానం హుండీ ద్వారా రూ.35,900, మొత్తం రూ.12,71,810 ఆదాయం సమకూ రినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువం శిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు, శ్రీసాయి సేవా సంఘం సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేళ్లచెరువు ఏఓగా పద్మ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏఓ పద్మ

మేళ్లచెరువు : మేళ్లచె రువు మండల వ్యవ సాయ అధికారిగా జాటోతు పద్మ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఏఓగా పనిచేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ రం గారెడ్డి జిల్లా అమన్‌గల్‌కు బదిలీపై వెళ్లారు. మిర్యాలగూడెం ఏఓగా పనిచేస్తున్న పద్మ బదిలీపై ఇక్కడకు వచ్చారు. అదే విధంగా మేళ్ల చెరువు క్లస్టర్ ఏఈఓగా మొర్రిమేకల నాగరాజు యాదవ్, కందిబండ క్లస్టర్ ఏఈఓగా సతీష్‌కు మార్, రామాపురం క్లస్టర్ ఏఈఓగా నరేష్‌లు బాధ్యతలు స్వీకరించారు.

కోదాడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా సూరయ్య



బాధ్యతలు చేపడుతున్న సూరయ్య

కోదాడరూరల్ : కోదాడ ఇన్‌చార్జ్ తహ సీల్దార్‌గా అదే కార్యా లయంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న సమపంగు సూరయ్య బుధవారం బాధ్యత లు చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, ప లువురు నాయకులు అభినందనలు తెలిపారు.

మౌలాలి మృతికి మంత్రి ఉత్తమ్ సంతాపం

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలం కిష్టా పురం మాజీ ఉప సర్పంచ్, ఉమ్మడి మేళ్లచె రువు మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి బుధవారం మృతి చెందారు. మౌలాలి మృతి పట్ల రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన మృతి తనకు తీవ్రమైన బాధ, దుఃఖం కలిగించిందని తెలిపారు. మౌలాలి మృతి కాం గ్రెస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తు న్నానని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం



ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం, పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారం అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొప్పుల రంగారెడ్డి అన్నారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2004-2005 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధ వారం రూ.30 వేల విలువ గల నీటి శుద్ధి యం త్రం, నీటి ట్యాంకును పాఠశాలకు బహూకరిం చారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, రిటైర్డ్ హెచ్ ఎంలు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిం చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జాన కిరాములు, వెంకటేశ్వర్‌రావు, మాధవి, నాగ మణి, జానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పూర్వ విద్యా ర్థులు బాలకృష్ణ, నరేష్, శ్రవణ్, సురేష్, జ్యోతి, మహేశ్వరి, జానకి, సతీష్, సైదులు తదితరులు ఉన్నారు.

బాలికల చదువుతోనే సాధికారత సాధ్యం

కోదాడ : బాలికలు చదువుకుంటేనే సాధికారత సాధ్యమవుతుందని సూర్యాపేట జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎం.చైతన్య అన్నారు. బుధవారం కోదాడ బాలుర పాఠశాల లో జరిగిన బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్ర మంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థులనుద్దేశించి మా ట్లాడారు. 18 సంవత్సరాల లోపు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినమైన శిక్షలు పడతాయన్నారు. విద్యార్థులు తోటివారిని, తల్లిదండ్రులు, గురు వులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, ఇన్‌చార్జి హెచ్ ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను వణికిస్తున్న విషజ్వరాలు

- పీహెచ్‌సీల్లో చికిత్స పొందుతున్న పలువురు జ్వరపీడితులు
- ప్రైవేటు ఆస్పత్రులకే అధికంగా తరలివెళ్తున్న ప్రజలు
- డెంగీ, చికున్‌గన్యా, మలేరియాతో రోజులకొద్దీ అవస్థలు



మునగాల పీహెచ్‌సీలో జ్వరపీడితులను పరామర్శిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

మునగాల : మునగాల మండలం విష జ్వరాలతో వణికిపోతోంది. గత నెలరోజులుగా గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీంతో ఆర్‌ఎంపీ, పీఎంపీలు, ప్రైవేటు ఆసుపత్రులు జ్వరపీడితులతో కిటకి టలాడుతున్నాయి. మునగాల, రేపాల పీహెచ్‌సీల్లో ఓపీల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. జ్వరంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరిన వారికి పరీక్ష లు నిర్వహించి డెంగీ, చికున్ గన్యా, మలేరియా ఉందని వైద్యులు తేల్చి చెప్పడంతో వారు ఆం దోళన చెందుతున్నారు. జ్వరపీడితులు కీళ్ల, మోకాళ్ల నొప్పులతో నడవలేని స్థితిలో ఉంటు న్నారు. పలు గ్రామాల్లో ఏ ఇంటిలో చూసిన ఒక రిద్దరు జ్వరం బారిన పడి చికిత్స పొందుతున్నారు. అయితే వాతావరణంలో మార్పులు, అపరిశుభ్ర వాతావరణమే ఇందుకు కారణమని వైద్యనిపుణు లు చెబుతున్నారు.

పీహెచ్‌సీలున్నా.. ప్రైవేటు ఆస్పతులకే

రేపాల, మునగాలలో పీహెచ్‌సీ కేంద్రాలు ఉన్నప్ప టికీ ప్రజలు వాటి వైపు వెళ్లడం లేదు. మునగాల పీహెచ్‌సీ పరిధిలో నాలుగు సబ్ సెంటర్ల ద్వారా 9 గ్రామపంచాయతీలకు, రేపాల పీహెచ్‌సీ పరిధిలోని నాలుగు సబ్ సెంటర్ల ద్వారా 13 గ్రామ పంచాయ తీలకు వైద్యసేవలు అందిస్తున్నారు. అయినా ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకే బాట పడుతున్నారు. పేదలు ఆర్‌ఎంపీలు, పీఎంపీలను ఆశ్రయిస్తుండగా మధ్య తరగతి, ఉన్నత వర్గాల వారు ప్రైవేటు, కార్పొ రేట్ ఆసుపత్రులకు వెళ్తూ వేలకు వేలు ఖర్చు పెడు తున్నారు. సబ్ సెంటర్లు, పల్లె దవాఖానాల్లో చికి త్సకు సరిపడ మందులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడం లేదు. రేపాల, మునగాల పీహెచ్‌సీలలో ఓపీ బాగానే ఉన్నప్పటికీ సరియైన చికిత్స అందుబాటులో లేదనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఆయా కేంద్రాల్లో వివిధ రకాల రక్తపరీక్ష లు నిర్వహిస్తున్నప్పటికీ జనం ప్రైవేటు ల్యాబ్‌లనే ఆశ్రయిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వైద్యారోగ్య సిబ్బంది ఫీవర్ సర్వే తూతూమంత్రంగా చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి



మండలంలోని పలు గ్రామా ల్లో ప్రజలు విషజ్వరాల బారిన పడ్డారు. పేదలు చికిత్స చేయించుకునే స్థోమత లేక కష్టాలు పడుతు న్నారు. విషజ్వరా ల ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అం దించాలి. ఇందుకు జిల్లా కలెక్టర్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.

– గంధం సైదులు, సామాజిక కార్యకర్త, మునగాల

కీళ్లనొప్పలతో నడవలేకపోతున్నా



నేను మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతు న్నాను. జ్వరంతో రెండు రోజుల క్రితం కోదాడ లోని ఓ ప్రైవేటు ఆసుప త్రికి వెళితే పరీక్షలు నిర్వహించి చికెన్‌గున్యా అని వైద్యులు తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఇంటికి వచ్చి చికిత్స పొందుతున్నాను. నాకు విపరీత మైన కాళ్లనొప్పులు, కీళ్లనొప్పులు ఉండడంతో నడవలేకపోతున్నాను.

– వల్లోజు రాజ్యం, మునగాల

అందుబాటులో వైద్యసిబ్బంది



మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసి బ్బంది అందుబాటులో ఉన్నారు. పీహెచ్‌సీలో ఓపీ బాగానే ఉంది. పలు రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఇంతవరకు తమ పీహెచ్‌సిలో డెంగీ, చికున్ గన్యా, మలేరియా వంటి జ్వరాలు నమోదు కాలేదు. సాధారణ జ్వరాలు మాత్రమే నమోదు అవుతున్నాయి. వారికి వెంటనే చికిత్స అందిస్తున్నాం.

– పి.రవీందర్, వైద్యాధికారి, పీహెచ్‌సీ మునగాల

మాధవరంలో ఫీవర్ సర్వే

మునగాల : మండలంలోని మాధవరంలో బుధ వారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. డ్రెయినేజీ, నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల మందు పిచికారీ చేయిం చారు. ఈ సందర్భంగా మాధవరం పల్లె దవాఖానా వైద్యాధికారి వి.శిరీష, పంచాయతీ కార్యదర్శి అక్షిత మాట్లాడారు. జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే పల్లె దవాఖానాలో సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేపాల పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, శాంతమ్మ, ఆశా వర్కర్లు రమణ, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక



సత్యనారాయణరెడ్డి



మాతంగి సైదులు

నేరేడుచర్ల : పీఆర్‌టీయూ నేరేడుచర్ల మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతిరెడ్డి రామలింగారెడ్డిల సమక్షంలో ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షుడిగా యడవల్లి సత్య నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాతంగి సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా బడావత్ విజయ, కార్యదర్శిగా ధరావత్ నాగయ్య, మహిళా కార్యదర్శిగా ఒంటెద్దు నాగవేణిలను ఎన్ను కున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, రమావత్ దిస్లానాయక్, రమేష్, పురుషోత్తం, వేముల శ్రీనివాస్, ఎం.సైదులు, నాయిని సుధాకర్, వెంకట్‌రెడ్డి, వెంకన్న ఉన్నారు.

ఉత్తమ్ దంపతులను విమర్శించే అర్హత 'బొల్లం'కు లేదు

కోదాడ : కోదాడ ప్రాంత అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలను విమర్శించే కనీస అర్హత మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యకు లేదని ఓయూ, టీఎస్ జేఏసీ చైర్మన్ బట్టు శ్రీహరినాయక్ అన్నారు. బుధవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవుల కోసం పార్టీలు మారి అధికారంలోకి వచ్చిన తరువాత నమ్ముకున్న వారికి పంగనామా లు పెట్టిన ఘనత మల్లయ్యదని విమర్శించారు. 2019 ఎన్నికల్లో అదృష్టం కొద్ది స్వల్ప మెజార్టీతో గెలిచి నియోజకవర్గాన్ని అసాంఘిక కార్యకలాపా లకు అడ్డాగా, గంజాయికి కేంద్రంగా మార్చిన బొల్లం మల్లయ్య.. ఉత్తమ్ దంపతులను విమర్శిం చడం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంద న్నారు. కోదాడ ప్రాంత ప్రజలు మల్లయ్యను మరిచిపోయి 8 నెలలు దాటిందని, ఇప్పుడు సొం త గ్రామంలో వార్డు సభ్యుడిగా కూడా గెలవడని విమర్శించారు. కోదాడలో మట్టిని, ఇసుకను అమ్ముకున్న నీచబుద్ధి మల్లయ్యదని, రియల్ ఎస్టేట్ వెంచర్ల నుంచి డబ్బులు వసూలు చేసి ప్రజల చేత చీత్కారానికి గురైన మల్లయ్యయాదవ్ నాలుకను అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తగిన బుద్ధి చెప్పడానికి ఓయూ జేఏసీ సిద్ధంగా ఉందన్నారు.

ఉత్తమ్‌ను విమర్శిస్తే ఊరుకోం

కోదాడరూరల్ : కోదాడ, హుజూర్‌నగర్ నియో జకవర్గాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరె డ్డిలను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్‌కు లేదని, వారిని విమర్శిస్తే ఊరుకోమని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రె స్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయ ణ అన్నారు. బుధవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొల్లం మల్లయ్యయాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గంలో జరిగిన దందాలు, అవినీతి, మట్టి, రేషన్, మద్యం మాఫీయా ప్రజలందరికీ తెలుసన్నారు. ఉత్తమ్ దంపతులపై అర్థరహిత మైన ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



కోదాడలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

కోదాడరూరల్ : కోల్‌కతాలో వైద్యురాలిని అత్యా చారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు. కోల్‌కతా ఘటనను ఖండిస్తూ బుధవారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియే షన్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని బస్టాండ్ సెం టర్ నుంచి రంగా థియేటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వ హించి నిరసన తెలిపారు. అనం తరం అంజన్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాసేవ చేస్తున్న వైద్యులపై ఇలాంటి దాడులకు పాల్పడు తున్న దుండగుల పట్ల ప్రభుత్వా లు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు పడిశాల రఘు, హరికిషన్ రావు, శ్రీనివాసరావు, రాంబాబు, లక్ష్మణ్, పూర్ణచం దర్‌రావు, శ్రీకాంత్, నజీర్, నాగరాజు, వెంక టనారాయణ, సురేష్, సైదులు, రామారావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా ఆందోళన



హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై బైఠాయించిన మాల ఐక్య వేదిక నాయకులు

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మోదీ ప్రభుత్వం వెనక్కి తీసు కోవాలని పీవీరావు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం రాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డులో మాల ఐక్యవే దిక పిలుపు మేరకు పీవీరావు మాలమహానాడు ఆధ్వర్యంలో హైదరాబాద్- విజయవాడ రహ దారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు గోసు గోపి, మండల అధ్యక్షుడు యరమల నాగార్జున, అప్పారావు, గోపి, శ్రీను, చిట్టిబాబు, సురేష్, శేఖర్, బలరాం, నాగరాజు తదితరులు ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ధర్నా

నేరేడుచర్ల : వరంగల్ డిక్లరేషన్‌లో ఎలాంటి షరతు లు లేకుండా రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటిం చిన రేవంత్‌రెడ్డి నేడు ఆంక్షలు విధించడాన్ని నిరసి స్తూ గురువారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యా లయం ఎదుట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేప ట్టబోయే ధర్నాలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు పిలుపు నిచ్చారు. బుధవారం నేరేడుచర్లలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, రాపోలు నవీన్‌కుమార్, చిట్యాల శ్రీను, తుమ్మ లూరి సైదిరెడ్డి, వస్కుల సుదర్శన్, లంకలపల్లి నాగార్జున ఉన్నారు.

విద్యార్థులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

మునగాల : విద్యార్థులు ఆరోగ్య జాగ్రత్తలు పాటిం చాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. బుధవారం మునగాల మండల కేం ద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఏదైన అనారోగ్యం అనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించి వైద్యం పొందాలని సూచించారు. ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటించాల న్నారు. అనంతరం వసతి గృహంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి టి.చం ద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సేవ చేయడమే లక్ష్యం

నేరేడుచర్ల : మండలంలోని వైకుంఠాపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధ వారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు బుక్స్, పెన్సిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్య మని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యద ర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బొంత అనిత, ఉపాధ్యాయురాలు శోభ తదితరులు ఉన్నారు.

బంద్ ప్రశాంతం



నడిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న మాల మహానాడు నాయకులు

నడిగూడెం : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు ఆధ్వర్యంలో నడిగూడెం మండల కేంద్రంలో చేపట్టిన భారత్ బంద్ ప్రశాం తంగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, వ్యాపార సంస్థలు మూసి వేసి వేయించి నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గుం డోజు వెంకటేశ్వర్లు, బి.థామస్, కొమ్ము రమేష్, కామళ్ల ప్రభాకర్, యలక హుస్సేన్, గుజ్జ ఆంజనే యులు, గురుస్వామి, వినోద్, రాంబాబు, తదితరు లు పాల్గొన్నారు.

శాంతిరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వ్యాయమ ఉపాధ్యాయులకు క్రీడాదుస్తులు అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి

కోదాడరూరల్ : ప్రభుత్వ విద్యాలయాలల్లో చదువు తున్న విద్యార్థుల క్రీడాభివృద్ధికి శాంతిరెడ్డి ఫౌండే షన్ చేస్తున్న సేవలు అభినందనీయమని స్కూల్ గేమ్స్ నియోజకవర్గ కన్వీనర్, పీడీ కొండలు అన్నారు. బుధవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయు లకు శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు సీహెచ్.సు ధాకర్‌రెడ్డి క్రీడా దుస్తులు అందజేశారు. నియోజక వర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్స్, నెట్‌లు త్వరలో అందిస్తామని సుధాక ర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పీడీ, పీఈటీలు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



పరిశుభ్రతపై ప్రజలకు సూచనలు చేస్తున్న కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

హుజూర్‌నగర్‌రూరల్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ కోటాచలంతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో డెంగీ జ్వరంతో బాధపడుతున్న ఓ కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలో పర్యటి స్తున్న ఆయనకు వీధిలో ఓ బాలుడు కనిపించగా పాఠశాలకు ఎందుకు వెళ్లలేదని అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని కార్యద ర్శికి సూచించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాగా, జీపీ సిబ్బంది వేతనాలు సక్రమంగా రావడం లేదని కలె క్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, ఇన్ చార్జ్ ఎంపీడీఓ గిరిబాబు, మండల వైద్యాధికారిణి కళ్యాణి, సీహెచ్‌ఓ పద్మ, కార్యదర్శి సోనీలు, వివిధ శాఖల అధికారులు, జీపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సక్కుబాయమ్మ ఆశయ సాధనకు కృషిచేస్తాం



దొడ్డా సక్కుబాయమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న గన్నా చంద్రశేఖర్, సీపీఐ నాయకులు

చిలుకూరు : సీపీఐ సీనియర్ నాయకురాలు, స్వాతం త్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు సతీమణి సక్కుబాయమ్మ ఆశయ సాధనకు కృషి చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్ర శేఖర్, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటే శ్వర్లు అన్నారు. బుధవారం చిలుకూరులోని సీపీఐ భవన్‌లో దొడ్డా సక్కుబాయమ్మ సంతాప సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ కోసం సక్కుబాయమ్మ చేసిన సేవలు మరువలేమ న్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మడవ వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పార్టీ నాయకు లు సాహెబ్ అలీ, పిల్లుట్ల కనకయ్య, చిలువేరు ఆం జనేయులు, అనంతుల రాము, కడారు మధు, మాదారపు లక్ష్మయ్య, మాదారపు కొండలు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



మఠంపల్లి : మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

మఠంపల్లి : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలని సీఐ చరమందరాజు అన్నారు. బుధవారం మఠంపల్లి మండల కేంద్రం లోని మోడల్ కాలేజీ, హైస్కూల్‌లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను అవస రాల మేరకే వినియోగించుకోవాలని, లోన్ యా ప్‌లకు ఆకర్షితులు కావొద్దని సూచించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు జాకీర్, సైదయ్య, లక్ష్మణ్, ఏఎస్‌ఐ ఆనంద్‌నాయక్, కానిస్టేబుల్, హోంగార్డు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలతో బుధ వారం నడిగూడెం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివార ణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తు లు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కె.షరీఫ్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

నేరేడుచర్ల : యువత మాదకద్రవ్యాలకు అలవాడు పడితే జీవితాలు నాశనం అవుతాయని ఎస్‌ఐ రవీం దర్‌నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగం తో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెం పొందించుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ప్రిన్సిపాల్ సైదులు, బోధన సిబ్బంది ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

హుజూర్‌నగర్ : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభు త్వం రైతులను మోసం చేస్తున్నదని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆరోపించారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసినం దుకు సీఎం రేవంత్‌రెడ్డికి గ్రామ గ్రామాన వ్యతిరేకత మొదలైందని అన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని మండల కేం ద్రాల్లో గురువారం చేపట్టబోయే నిరసన కార్యక్రమా లను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు కేఎల్‌ఎన్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కె.వెంకటరెడ్డి, ముల కలపల్లి రాంబాబు, బి.అమర్, జగన్‌నాయక్, బొడ్డుప ల్లి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

31లోపు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడరూరల్ : నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో ఈ నెల 31లోపు స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలను నిర్వహించి విజయ వంతం చేయాలని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. బుధవారం కోదాడలోని బాలుర జెడ్పీ ఉన్నత పాఠ శాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియో జకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయిలో విద్యార్థు లకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖోతో పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీలను పూర్తి చేసిన తర్వాత సెప్టెం బర్ 15లోపు నియోకవర్గ స్థాయి పోటీలు నిర్వహిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఆజంబాబా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా సెక్రటరీ సీతారాంరెడ్డి, ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పి.ప్రకాష్, జి.కొండలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

శాస్త్రోక్తంగా నారసింహుని నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని వేదపండితులు బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలార్చన, సుప్ర భాతసేవ, నిత్యఅగ్నిహోత్రి, పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర సహస్ర నామార్చనలు గావిం చారు. నూతన పట్టు వస్త్రాలతో స్వామి, అమ్మ వార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కొళ్ల మహోత్సవాన్ని రసరమ్యంగా రక్తికట్టించారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనము, రక్షాభంధనం, రుత్విగ్వరనం, మధుఫర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణ తం తును వైభవంగా నిర్వహించారు. తదనంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహా నివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకు లు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మ నాభాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

పాలకవీడు : పంట రుణమాఫీ కాని రైతుల నుంచి రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు బుధవారం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు. రుణమాఫీ కాని రైతులు తమ పట్టదారు పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు జిరాక్స్‌లను ఏఈఓలకు అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు మార్గదర్శకాలు రాగానే రుణమాఫీ కాని రైతుల వివరాలను ఉన్నతాధికారులకు అందజే స్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈఓ శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని విజయ విద్యా మం దిర్ హైస్కూల్ విద్యార్థులకు నవనామి కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడాదుస్తులు అందజేశారు. కార్యక్ర మంలో ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎం కుసుమ, పీటీ శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయు లు విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

పాలకవీడు : మండలంలో వివిధ గ్రామాల్లో ప్రబలుతున్న సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. మురుగు కాల్వల శుభ్రం, దోమల నివారణ, వాటర్ క్లోరినేషన్ పనులు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో ఇప్పటికే ప్రతి పది మందిలో ఇద్దరు డెం గీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడ్డారన్నారు. ఫీవర్ సర్వేలు చేపట్టి గ్రామా ల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.